క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



డొంకేశ్వర్: మండలంలోని తొండాకూర్ శ్రీసాయి విద్యానికేతన్(ఎస్ఎస్వీ) పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థిని మేకల దీక్షిత రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిరంజీవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల నుంచి మొదటిసారిగా రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పై హర్షం వ్యక్తం చేశారు. విజయానికి కారణమైన ఉపాధ్యాయులను అభినందించారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు వైస్ మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉదయ్, నవనీత్, భాస్కర్, చిరంజీవి, గంగారెడ్డి, అనిల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కోర్టులో న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది పి సదానంద్ రెడ్డి మృతికి సంతాపం ప్రకటించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించా రు. అనంతరం న్యాయవాదులు విధులకు హాజరుకాలేదు. తెడ్డు నర్సయ్య, పోడేటి శంకర్, డి అరుణ్, టి సుకేష్, భూపతిరెడ్డి, గంగారెడ్డి, శ్రీధర్, రమేశ్, మోహన్, అజిత్, గణేశ్, శ్రీనివాస్, శ్రవణ్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

రెంజల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రెంజల్ హైస్కూల్‌లో విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. గురువారం పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో ఆంజనేయులు క్రీడాపోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కిశోర్‌కుమార్, కృష్ణమూర్తి, భూమయ్యప్ప, నాందేవ్, సుధాకర్, గంగాధర్, ముత్తయ్య, నరేందర్, జగదీశ్, షరీఫ్ పాల్గొన్నారు.

న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణకు దరఖాస్తు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి సహకారంతో హైదరాబాద్ న్యాక్ బృందం ఆధ్వర్యంలో గల్ఫ్‌లో ఉపాధి పొందాలనుకున్న వారికి శిక్షణ తరగతుల రిజిస్ట్రేషన్ న్యాక్ నమోదు ప్రక్రియను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అన్వర్ మాట్లాడుతూ.. వివిధ విభాగాల్లో నాణ్యమైన శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వివిధ విభాగాల్లో శిక్షణ పొందడానికి 500 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

'రిపబ్లిక్‌డే'కు అంక్సాపూర్ హైస్కూల్ ప్రాజెక్టు

వేల్పూర్: వేల్పూర్ మండలం అంక్సాపూర్ హైస్కూలు విద్యార్థి శ్రీకాంత్ తయారు చేసిన వరి ధాన్యాన్ని ఆరబోసే యంత్రం ప్రాజెక్టు రిపబ్లిక్‌డే వేడుకలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం మల్లీశ్వరి గురువారం తెలిపారు. ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుడు రఘునాథ్ మార్గదర్శకంలో శ్రీకాంత్ ఈ ప్రాజెక్టును రూపొందించగా గ్రామస్థాయి అవార్డు దక్కిందన్నారు. రిపబ్లిక్‌డే రోజున గ్రామస్థాయిలో ఈ అవార్డును అందజేస్తారన్నారు.

నివాసపు గుడిసె దగ్ధం

ఎడపల్లి(బోధన్): గుర్తు తెలియని వ్యక్తులు తమ నివాసపు గుడిసెకు నిప్పంటించారని మండలంలోని జానకంపేటకు చెందిన మాలజంగం సత్యవతి తెలిపింది. బుధవారం రాత్రి 9గంటల సమయంలో దుండగులు గుడిసెకు నిప్పంటించడంతో నిత్యావసర వస్తువుల తోపాటు దుస్తులు, ఇటీవల భూమి అమ్మగా వచ్చిన రూ.4లక్షలు కాలిబూడిదయ్యాయని ఆవేదన వ్యక్తం చేసింది. మతిస్థిమితం కోల్పోయిన భర్తతో కలిసి గుడిసెలో నివాసం ఉండేదానినని, ఇప్పుడు రోడ్డున పడ్డానని ప్రభుత్వం తనను ఆదుకోవాలని విలపించింది. గుడిసెకు మంటలు అంటుకున్నట్లు సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు.

హక్కులపై అవగాహన

బాల్కొండ: మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో అడ్వకేట్ రవీందర్ విద్యార్థులకు హక్కులు, విధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హైమావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూమిపూజ

మోర్తాడ్: మండలంలోని సుంకెట్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు గ్రామస్తులు గురువారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కదారి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్, శివాజీ విగ్రహా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



నిరుపయోగంగా ఉన్న క్వార్టర్లు

నిరుపయోగంగా ఇందిరమ్మ ఇళ్లు

- 15 ఏళ్ల క్రితం నిర్మాణం
- మెండోరా మండలం పోచంపాడ్‌లో 702 ఇళ్లు
- సుమారు 100 వరకు నిరుపయోగం

బాల్కొండ: మెండోరా మండలం నెహ్రూనగర్ కాలనీలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో సుమారు 100 వరకు నిరుపయోగంగా ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 2009లో పోచంపాడ్, అమ్రాయి కాలనీ, అంబేడ్కర్ కాలనీవాసుల కోసం 702 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టారు. 2013లో ఇందిరమ్మ ఇళ్లను పేదలకు పంపిణీ చేశారు. నాటి నుంచి వంద ఇళ్లు ఖాళీగా నిరుపయోగంగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారుల ఎంపికకు సర్వే చేస్తోంది. నెహ్రూనగర్‌లో ఉన్న వంద ఇళ్లను పరిగణలోకి తీసుకుని ఇళ్లు లేని వారికి అక్కడే నిర్మిస్తే ఉపయోగంలోకి వచ్చే అవకాశం ఉంది. అమ్రాయి కాలనీ వాసులు ప్రస్తుతం తాము నివాసం ఉంటున్న ప్రదేశాన్ని ఖాళీ చేసి రాలేమని చెబుతుండడంతో వారి కోసం



నిరుపయోగంగా ఉన్న క్వార్టర్లు

నిర్మించిన ఇళ్లు ఖాళీగానే ఉన్నాయి. పుష్కర కాలం దాటిన వాటి గురించి ఏ పాలకులు పట్టించుకోలేదు. 702 ఇళ్లతోనే వెలసింది నెహ్రూనగర్ కాలనీ. ఇళ్లు పడవుగా ఉండటంతో ఇంటి నిర్మాణంలో వినియోగించిన తాబుకులను, దర్వాజ, కిటికీలను దుండగులు ఎత్తుకెళ్లారు. ప్రస్తుతం ఆ ఇళ్లు నివాసయోగ్యంగా లేవు. ప్రస్తుతం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆ స్థలంలో నిర్మించి అందిస్తే ప్రజలకు ఉపయోగపడే అవకాశం ఉంది. పాలకులు, ఉన్నత అధికారులు స్పందించి ఖాళీగా ఉన్న ఇళ్ల గురించి చర్చించి, ఉపయోగంలోకి తీసుకురావాలని ఇళ్లులేని నిరుపేదలు కోరుతున్నారు.

సరిహద్దు వివాదం కోసం

నెహ్రూనగర్ కాలనీ(702 ఇళ్ల కాలనీ) కొంత భాగం మండల కేంద్రంలోని దూదిగాం, మరి కొంత భాగం సోన్‌పేట్ శివారులో నిర్మించారు. దీంతో అమ్రాయి కాలనీ వాసులను సోన్‌పేట్ శివారులో ఇళ్లు కేటాయించడంపై అప్పట్లో ఆ కాలనీ వాసులు ఉన్న నివాసాలను వదిలి నెహ్రూనగర్ కాలనీకి రాలేదు. దూదిగాంశివారులో నివాసాలు కేటాయించాలని పట్టుబట్టారు. దీంతో సోన్‌పేట్ శివారులో ఉన్న ఇళ్లు ఖాళీగానే ఉన్నాయి. సమస్యను పరిష్కరించి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

గతంలో నిర్మించిన 702 ఇళ్లలో కొన్ని ఖాళీగా ఉన్నాయి. కానీ వాటిలో ప్రస్తుతం నివాసం ఉండే అవకాశం లేదు. కానీ ప్రస్తుతం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో కొందరు అక్కడే కావాలని దరఖాస్తు చేసుకుంటున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– వనజ, ఎంపీడీవో, మెండోరా

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



బోధన్‌లో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్



మాట్లాడుతున్న ఎంవీఐ వివేకానందరెడ్డి



నందిపేటలో మాట్లాడుతున్న ఎస్సై చిరంజీవి

ఆర్మూర్‌టౌన్/ నందిపేట్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎంవీఐ వివేకానందరెడ్డి సూచించారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఎం–వాలెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి, రాంగ్‌రూట్‌లో, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపొద్దని సూచించారు. అనంతరం వాహనదారులకు రోడ్డు భద్రత మాసోత్సవాల కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, ట్రాఫిక్ సీఐ రమేశ్, రజినీశ్, రాస ఆనంద్, పుష్పాకర్ రావు, ఐడియా సాగర్, పట్వారి తులసికుమార్ తదితరులు పాల్గొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా నందిపేట మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల యూనియన్ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలను నడపొద్దని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఖలీల్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బోధన్‌లో..

బోధన్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిసెంబర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు అందజేసి సన్మానించారు. డిపో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

సాక్షి నెట్‌వర్క్: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో బీజేపీ, శివాజీ సేన నాయకులు, గ్రామస్తులు, యూత్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



బోధన్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు

మూడో రోజూ రసాభాస



బోధన్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్



ఆర్మూర్: హుస్నాబాద్ కాలనీలో..



నందిపేటలో..

- కొనసాగుతున్న గ్రామ సభలు

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలు గురువారం రసాభాసగా మారాయి. నందిపేట మండలంలోని శాపూర్, నందిపేట, కంఠంలో సభలు గందరగోళంగా అధికారుల నిలదీతల మధ్య కొనసాగాయి. ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జాబితాలో అనర్హులను చేర్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. మాక్లూర్ మండలంలోని చిక్లి, వల్లభాపూర్, మెట్‌పల్లి, గొట్టిముక్కల, వెంకటాపూర్, మాందాపూర్‌లో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. బాల్కొండ, ముప్కాల్ మండల కేంద్రాల్లో గ్రామ సభలు నిలదీతలు, నిరసనల మధ్య కొనసాగాయి. రెండు మండల కేంద్రాల్లో అధికారులు లబ్ధిదారుల పేర్లు చదువుతుండగా బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు.



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న ఆర్మూర్ ఆర్డీవో



మాక్లూర్: చిక్లిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు



నవీపేటలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

అర్హులకే సంక్షేమ పథకాలు



పోతంగల్: హెగ్డోలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



కమ్మర్‌పల్లి: కోనాపూర్‌లో మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

రుద్రూర్: అర్హులకే సంక్షేమ పథకాలు అందుతాయని బాన్సువాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కోటగిరి మండలం అడ్కాస్‌పల్లి, పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభలకు రాష్ట్ర ఆగ్రోఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి హాజరయ్యారు. అర్హులకు రేషన్ కార్డులు వస్తాయని, జాబితాలో పేరు లేనివారు నిరాశ చెందవద్దని ఇది నిరంతర ప్రక్రియగా అని అన్నారు.

కమ్మర్‌పల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. కోనాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా మార్పులు చేర్పులతో కాలయాపన చేసిందని ధ్వజమెత్తారు.



వేల్పూర్: జాన్కంపేట్‌లో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు



రుద్రూర్‌లో..

సంక్షిప్తం

నూతన కార్యవర్గం ఎన్నిక

పెర్కిట్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం చేపూర్ గ్రామ కమిటీని సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూరినీడ గంగాధర్, ఉపాధ్యక్షులుగా చిట్యాల దామోధర్, శ్రీరాం ఆంజనేయులు, నాయిని మధు గౌడ్, తిరుకోవేల కృష్ణస్వామి, ఎలగందుల రాములు, ప్రధాన కార్యదర్శిగా యార్వ గంగాధర్, కార్యదర్శులుగా సురేష్, వేణు గోపాల్, ఈర్మ మహేశ్, వేల్పుల రాకేశ్, వెన్నెల భార్గవ్, కోశాధికారిగా ఈరవత్రి లింబాద్రి, సంయుక్త కార్యదర్శిగా అగల్ దివిటి పున్ని ఎన్నికయ్యారు. మధు, చెందేసి చిన్న మోహన్, కుమ్మరి రాజన్న, డి గంగాధర్, రాంగిరి నర్సయ్య, బి గంగారాం, మంచిర్యాల ప్రభాకర్, సురేష్ రుక్మాజి తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణ చట్టాలపై అవగాహన

బోధన్: యూనిట్ ఫర్ చైల్డ్ కమిటీ అధ్వర్యంలో గురువారం సాలూర జడ్పీహెచ్‌ఎస్‌లో బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. కమిటీ ప్రతినిధులు, పారాలీగల్ వలంటీర్లు బాల్య వివాహాల రద్దు, విద్యా హక్కు చట్టం అంశాలను వివరించారు. కార్యక్రమంలో పద్మాసింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్: దివ్యాంగుల సంక్షేమ పథకాలు, సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 10న ఢిల్లీలో చేపట్టే మహాధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం సాలూర మండల కేంద్రంలోని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి యేశాల గంగాధర్ ఆవిష్కరించారు. నాయకులు షేక్ నజీర్, లక్ష్మణ్, గంపల శంకర్, దేవదాస్, దత్తు, గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలి

బోధన్/ కోటగిరి: పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు బాగస్వాములు కావాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్(సీజీఆర్) ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేశ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ, సీజీఆర్ వింగ్ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగాంలో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రకృతిలో భాగంగా భూమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. పోగ్రాంలో భాగంగా 6 నుంచి 9వ తరగతి వరకు ఇద్దరు పిల్లల చొప్పున ఎంపిక చేసి స్కూల్ ఎర్త్ క్లబ్ కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం బాల చంద్రం, ఉపాధ్యాయులు విద్యాసాగర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. కోటగిరి హైస్కూల్‌లో సీజీఆర్ ఆధ్వర్యంలో యంగ్ లీడర్స్ ఎర్త్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని సీజీఆర్ ప్రోగ్రాం ఇన్‌చార్జి నగేశ్ సూచించారు. ప్రోగ్రాం ఇన్‌చార్జి శంకరయ్య, ఎంఈవో శ్రీనివాస్‌రావు, బర్ల సాయిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రుద్రూర్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోటగిరి ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కోటగిరి మండల కేంద్రంలో గురువారం ప్రారంభించారు. నాయకులు సోంపూర్ పోచిరామ్, సుద్దులం గోపు సాయిలు, పోతంగల్ నగేశ్, వాగ్మారే ఆనంద్, దేగాం హన్మంతు, కన్నం శ్రీనివాస్, కన్నం సాయిలు, కన్నం దవులయ్య పాల్గొన్నారు.

జెడ్పీ సీఈవోకు సన్మానం

పెర్కిట్: జెడ్పీ సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన సాయన్నను ఆలూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సాయన్న స్వగ్రామం ఆలూర్ కావడంతో గ్రామస్తులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ క్లెం మోహన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, నాయకులు ఎం మల్లేశ్, కుర్మె ముత్యం తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ల అందజేత

బోధన్‌టౌన్: పట్టణ పీఎస్ పరిధిలో పోగుట్టుకున్న 14 సెల్ ఫోన్లను బాధితులకు అందించినట్లు సీఐ వెంకటనారాయణ గురువారం తెలిపారు. సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి రకవరీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పడగల్‌లో పరాక్రమ్ దివస్

వేల్పూర్: పడగల్ ఉన్నత పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో పరాక్రమ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చెరుకు పృథ్వీరాజ్, నర్సింహారెడ్డి, ద్యాగ ఉదయ్, తిరుపతి, విజయానంద్, రాంచందర్, పెంట జలంధర్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి

ఆర్మూర్: తెలంగాణ సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో అందించే ఉచిత ఫిజియోథెరపీని వైకల్యంతో బాధపడే పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రాజగంగారాం సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. భవిత కేంద్రంలో ప్రతి గురువారం ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ అరుణ మాట్లాడుతూ.. శిబిరంలో శిక్షణ పొందిన చిన్నారుల తల్లిదండ్రులు వైద్యులు సూచించిన పద్ధతులను ఇంటి వద్ద ప్రాక్టిస్ చేయాలని సూచించారు. శిబిరంలో కిషన్, సురేశ్, అలేఖ్య, రఘు, రవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక శకటం మంజూరు

నందిపేట్: మండల కేంద్రంలోని ఫైర్ స్టేషన్‌కు అగ్ని మాపక శకటం మంజూరైనట్లు ఫైర్ స్టేషన్ అధికారి నరేశ్ గురువారం తెలిపారు. నందిపేట, డొంకేశ్వర్ మండలాల గ్రామాలకు సేవలందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన ఈ వాహనం నేటి నుంచి నందిపేటలో అందుబాటులో ఉంటుందన్నారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే 8712685799 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి



బోధన్ : ప్రైవేట్ విద్యాసంస్థల్లోనే విద్యార్థులు అత్యధికంగా చదువుకుంటున్న నేపథ్యంలో వారిని ప్రతిభవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్యాం సుందర్‌రెడ్డి అన్నారు.గురువారం పట్టణ శివారులోని ఆచన్‌పల్లి ప్రాంతంలో గల ఇందూర్ హైస్కూల్‌లో జిల్లా ట్రస్మా(తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) మెమెంటో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ పాఠశాలకు మెమెంటోను అందించి యాజమాన్యాన్ని సత్కరించనున్నట్లు తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిశోర్ మాట్లాడుతూ ప్రస్తుతం బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయా ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు మెమొంటోలను అందించి సత్కరించారు. అసోసియేషన్, రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు దిగంబర్‌రావు, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, ప్రవీణ్‌కుమార్, కార్తీక్, జయప్రకాశ్, డివిజన్ ప్రతినిధులు మిద్దెల రాజు, వై. శ్రీనివాస్‌రావు, ముస్యాల హరికృష్ణ, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	స్కైయ్ ఫోర్స్(హిందీ)-12.25 6.30, గేమ్ ఛేంజర్(తెలుగు)-3.10, పుష్ప-2(తెలుగు)-9.15
స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00,10.00
స్క్రీన్-3	డాకు మహారాజు (తెలుగు)- 10.15, 10.10, హత్య(తెలుగు)-1.20, ఐడెంటిటీ(తెలుగు)-4.25, గాంధీ తాత చుట్టు(తెలుగు)-7.40
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 11.00, 1.30, 4.30, 7.20, 10.00
స్క్రీన్-2	ఐడెంటిటీ(తెలుగు)-10.40, డాకు మహారాజు (తెలుగు)-4.30 10.20, గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20
స్క్రీన్-3	స్కైయ్ ఫోర్స్(హిందీ)- 11.00, 1.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	స్కైయ్ ఫోర్స్(హిందీ)-10.50, 1.35, 7.25, 10.10, డాకు మహారాజు (తెలుగు)- 4.20
స్క్రీన్-3	తొలిమనసు(తెలుగు)-11.05, గాంధీ తాత చుట్టు(తెలుగు)-2.10 8.00, గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40, హత్య (తెలుగు)-10.30
స్క్రీన్-4	డియర్ కృష్ణ(తెలుగు)-11.00 ఐడెంటిటీ (తెలుగు)-1.45 హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00 డాకు మహారాజు(తెలుగు)-7.20 పుష్ప-02(తెలుగు)-10.25
లలితామహల్	గేమ్ ఛేంజర్ (తెలుగు)
దేవి	డాకు మహారాజు (తెలుగు)
నటరాజ్	స్కైయ్ ఫోర్స్(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,609	వెండి(కిలో)	95,800
22 క్యారెట్స్	75,295		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800